చిన్న కథ:

లాటరీ

గోపాలం రోజూ ఆ బజారు వీధిగుండేవెళ్ళూ వెడుతూంటాడు. 1 వెలసదివరకూ వాళ్ళు ఒక "స్టేటులాటరీ" ఆఫీసు బోర్డు తగిలించి వుండడం గమనిస్తూనే వున్నాడు. గోడ దగ్గర ప్రజలు గుంపులు గుంపులుగా నుంచుని వుండే చోటదగ్గిరకు ఎవరికీ తెలియకుండా వెళ్ళి ఎవరూ చూడకుండా తొంగిచూడడం అతనికిదెలుసు.

గోపాలం ఆ నుంచి పేరు చదివాడు "స్టేట్ లాటరీ" అని. ఇటీవల రాష్ట్రాల్లో బాలాత్రిపురంటి లాటరీలు నిర్వాటు అయిపోయాయి. ఎవరెవరో బహుమతులు వచ్చాయన్న వదివాడు.

ఇన్నాళ్ళూ ఏ లాటరీ గురించీ ఆలోచించ లేదు. కాని ఆనాడు ప్రత్యేకంగా "స్టేటు లాటరీ గురించి ఆలోచన వచ్చింది గోపాలానికి. ఆలోచిస్తూనే వచ్చి షావులో ప్రవేశించిన అతనికి ఆ షావు గుమ్మంలో పెట్టిన లాటరీ బోర్డు కనబడింది. పాలంగోళాల క్రింద తాపే ఆ బోర్డు అక్కడి పెట్టాలా!

పేపరూ శ్రద్ధగా చదివాడు.

లక్షరూపాయల మొదలు 100రూపాయల వరకూ సమ్మాన బహుమానాలున్నాయి.

తమా ఒక్క టిక్కెట్టు కొంటే?

అనిపించింది గోపాలానికి.

ఏమిటో...అనవంటి నిర్భాగ్యుడికి లాటరీ బహుమతి వస్తుందా? అటువంటి గొప్ప వాళ్ళనే ఎరిస్తాయి....బహుమతిరూపాయలు పోగా రూపాయి నష్టం కాదాను టిక్కెట్టుకొంటే. ఆ రూపాయి పుంటే ఇతనికి, తల్లికి ఒకటోజు భిక్షం ఎస్తాయి....అల్లుగిగ ఆరునెలలు నాలుగు రూపాయలు బాకీ తీర్చాలి....నిమిటో ఎందుకీ ఆలోచన...

లాటరీగురించి ఇక ఆలోచించకూడదనుకున్నాడు గోపాలం.

షావులో ప్రవేశించినది మొదలు వచ్చిపోయే కస్టమర్స్‌తో ఆ పనీ ఈ పనీ సరిపోవడంవల్ల అతని మనస్సు పనివైపు పుళ్ళింది.

గోపాలం 10వ తరగతి ప్యాసయ్యాడు పబ్లిక్ పరీక్షలో. అనుక్షణమూ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంవల్ల సైకిలెక్కడానికి వీల్లు కలగ లేదు.

తిరగ్గా తిరగ్గా ఒక ప్యాన్సీ షావులో పని దొరికింది. 30 రూ. జీతం.

రోజూ షావుకి ఒక దినపత్రిక తెప్పిస్తాడు షావుకారు. తీరిక సమయంలో పేపరుచదువుకుంటూంటాడు గోపాలం. ఆ చదవడంలోనే లాటరీ గురించి చదివాడు.

: టరీగురించి ఆలోచించకూడదు అనుకున్న గోపాలం ఆలాగ వుండలేక పోతున్నాడు.

ఇంటికి వెళ్ళేటప్పుడు త్రోవ పొడవునా ఆలోచిస్తూనే వున్నాడు. "అనకాలిల్లో మూటలు మోపుకునే కూలివానికి లక్షరూపాయలు లాటరీలో బహుమతి వచ్చింది. విజయవాడలో ఒక హోటలుకుర్రవానికి 25 వేలు బహుమతి వచ్చింది. మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి.ఇటువంటి నవనాకాశంజూరవిదు చుకోకండి.త్వరపడండి.స్టేటు: టరీటిక్కెట్టు కొనండి. "ఒక్క రూపాయి మాత్రమే"రోడ్ స్కీకర్లో కుర్రవాళ్ళు చెబుతున్న మాటలు దూరాన్నుండి వినబడుతున్నాయి.

తానూ అలాంటివాడేకదూ అనుకున్నాడు గోపాలం. అతని నిబ్బరం క్రమంగా సడలసాగింది. అంతరాంతరాలలో ఏదో ఆశ పొడజూపింది. ఇంతకీ అయిందుకాదు. పడికాదు. ఒక్క రూపాయి. ఏమీ, ఎవరిలదృష్టం ఎలాంటిదో. కాదియ్. చూద్దాం, అనుకున్నాడు. టిక్కెట్టు కొనడానికి నిశ్చయించు కొన్నాడు. రూపాయి టిక్కెట్టు కొన్నాడు గోపాలం.

గబగబా ఇంటికి వెళ్ళి ఆ టిక్కెట్టు తన అల్మీరా పుస్తకంలో జాగ్రత్తపెట్టాడు. ఆ టిక్కెట్టు నెంబరు గోడమీద వేసుకున్నాడు.

రోజులు గడుస్తున్నాయి. రోజూ శ్రద్ధగా పేపరు చూస్తున్నాడు. లాటరీ టిక్కెట్టును ప్రతీవారిచేత కొనిపించాలట. కాలేజీలలోనూ, స్కూళ్ళలోను ఒకటేమిటి అన్ని సంస్థల వాళ్ళూ అమ్మాలట. అమ్మమనివారికిటిక్కెట్టు పంపుతున్నారట. అవి అమ్మలేక పోతే తిరిగి యివ్వడానికి వీల్లు లేదట. వాటి డబ్బుయిచ్చు కోవలసిందేనట, ఉద్యోగులు. కొనలేనివాళ్ళచేత కూడా బలవంతంచేసి కొనిపిస్తున్నారట.

వీటి విషయమై లేఖలు ఎన్నో పత్రికల్లో చదువుతున్నాడు గోపాలం ఒకేసారి. రోజులు గడుస్తున్నాయి.

ఫలితాలు ప్రకటించే రోజు సమీపిస్తోంది. ఆ రోజు శనివారం.

అప్పుడే షావులో అడుగు పెట్టిన గోపాలం దృష్టి పేపరు మొదటి పేజీమీద పడింది.

"స్టేట్ లాటరీ ఫలితాలు లోపల పేజీలలో ప్రకటించ బడ్డాయి" అని చిన్న చదరంలో వున్నది.

గబగబ పేజీలు తిరగవేశాడు గోపాలం. చివరిబాలాన్సుగా వున్నాయి నెంబర్లు! ఆ నెంబర్లలో తనసెంబరుయెక్కడవుందో? జాగ్రత్తగా చూస్తున్నాడు నెంబర్లు వరుసగా.అలగమాడడములో ఒక నెంబరు దగ్గిర అతని దృష్టి నిలిచిపోయింది!

ఇది తన నెంబరు కాదుగదా?

తన టిక్కెట్టు ఇంటి దగ్గిర వుంది.

తనది 137428 అని జ్ఞాపకం.

పేపర్లో వున్న నెంబరు అది. 10,000 రూ. బహుమతి వచ్చింది, ఆ నెంబరుకి!అయితే, చివరి అంకెలు ఇరవై యెనిమిదా? ఎనభై రెండా?

సందేహంలో పడ్డాడు గోపాలం.

మధ్యాహ్నం దాకా ఇంటికి వెళ్ళడానికి వీలు లేదు. అప్పుడు తన టిక్కెట్టు నెంబరు చూద్దాం అనుకున్నాడు. ముట్టనూరవున్న ట్లున్నాడు గోపాలం.

ఇంటికి వెళ్ళగానే గోడమీద నెంబరు చూశాడు.

"పేపర్లో పడిన నెంబరే!

137428!

ఏదివేల రూపాయల బహుమతి!

కలకాదు గదా? అనుకున్నాడు.

కళ్ళునులుముకుని మళ్ళీ పరీక్షగా చూశాడు.

సందేహంలేదు. తనదే ఆ నెంబరు.

తల్లితో చెప్పాడు. ఆమె తన చెవులనుతను నమ్మలేక పోతోంది.

ఆనందంతో గోపాలం హృదయం బరువెక్కి పోయింది.

తనకి పదివేలు బహుమతి వచ్చిందిలాటరీలో! అని షావుకారుతో అన్నాడు గోపాలం.

'పదివేలే' అన్నాడు వ్యంగ్యంగా నవ్వుతూ షావుకారు.

గోపాలం ఒకట్లు, పదులు, వందలు, వేలు అంటూ లెక్కించిచూచి 'ఔనండి పదివేలే' అన్నాడు నెమ్మదిగా.

గబగబా రెండు కప్పుల కాఫీ తెప్పించిఒకటి గోపాలానికిచ్చి, ఒకటి తను తీసుకున్నాడు షావుకారు.

"డబ్బు కనబడగానే స్నేహితులు చాలమంది చేరుతారు. నీకు తెలియకుండా నీ డబ్బుతెగిపోతుంది. పదివేలుకట్టి నాతో భాగస్వామిగా చేరితే ఈ షావు యింకా పెద్దది చేసి వ్యాపారం బాగా వృద్ధి చేద్దాం"అన్నాడు షావుకారు, గొప్ప సలహా యిచ్చినట్టు పోజు పెట్టి.

గోపాలం లాటరీ విజయం క్షణంలోఅంద రికీ తెలిసింది.

ఇంటిదగ్గిర తల్లిని, వీధిలోకి వెడితే గోపాలానికి లాటరీలో బహుమతి వచ్చిందిట కదూ! అని అడుగుతున్నారు.

"ఆ డబ్బుతో ఏం చెయ్య దలచావు?"అని

"ఇంకా ఏమీ అనుకోలేదు" అనేవాడు గోపాలం.

వెయ్యిన్నైన లాటరీ బహుమతి వచ్చినవాళ్ళు ఆ టిక్కెట్టు పంపితే పైదరాబాదు. ఆ టిక్కెట్టు గల వ్యక్తికి చెక్కు పంపుతారు అప్పుడు.

అలమారులో పై అరలో భద్ర పరచిన ఆల్బీ బా పుస్తకం తీసి, మధ్య పేజీలోమాశాడు టిక్కెట్టు కోసం. అక్కడ టిక్కెట్టు లేదు. పేజీలు అటూ యిటూ తిరగవేసి చూశాడు... లేదు!...

ఒక్కొక్క పేజీ పరిశీలనగా చూశాడు. దొరక లేదు.

"అమ్మా, నా టిక్కెట్టు కనబడలేదు" గట్టిగా అరిచాడు.

అతనికేక విని తల్లి బంగారుగా వచ్చింది.

"నా లాటరీ టిక్కెట్టు కనబడ్డంలేదు" అన్నాడు తెల్ల తెల్ల బోతూ.

అలమార్లు, గూళ్ళు, బట్టల పెట్టెలు, పుస్తకాలు ఒకటేమిటి ఇల్లంతాగాలించేశారు ప్రతి అంగుళం మేరా... ఎక్కడా లేదు!

గాబరాపడిపోతున్నాడు గోపాలం.

కళ్ళనీళ్ళ పర్యంతం అవుతున్నది తల్లి.

తమ అదృష్టాన్ని తమ కళ్ళనుందే దురదృష్టదేవత గద్ద తన్నుకుపోయినట్లు తన్నుకు పోతోందని వింపించింది వారికి.

రోజులు బరువుగా గడుస్తున్నాయి.

లాటరీ టిక్కెట్లు పంపవలసిన రోజులన్నీ ఒక్కొక్కటే గడుచిపోతున్నాయి. ఇక ఒక్క రోజు గడ.వుంది. తెల్లవారేసరికి పంపితీరాలి.

దేవుని పటం ముందు నిలబడి"స్వామీ! మేమేమి అపచారం చేశామని మమ్మల్ని పరీక్షిస్తున్నావు? నిన్నే నమ్ముకున్నాం నిన్నుభక్తితో కొలుచుకుంటున్నామే! నీకు దయయందు కొంచెమైనా దయ లేదా" అని వాపోయారు ఆ తల్లీ కొడుకులు.

తెల్లవారజాములదగ్గర గోపాలానికి ఒక ఆలోచన వచ్చింది.

వెంటనే లేచి గోడమీద వేసిన లాటరీ టిక్కెట్టు నెంబరు వేసి, తనుకొన్న ఆనెంబరు టిక్కెట్టు పోయిందని వ్రాసి పోస్టులోవేశాడు వుత్తరం.

పాపం. అవ్వాళ ఒక మేష్టరు తన గోడు వెళ్ళబోసుకుంటున్నాడు బజార్లో.

అమ్మవలసిన తన కోటా టిక్కెట్లు ఎవరి లించుకోవాలని కనబడ్డ స్టూడెంట్లకి గుగుబాబా యిచ్చేశాడట. టిక్కెట్లుయిపోయాయి. కాని, అంత సొమ్ము ఎసాలు కాలేదు. ఏ టిక్కెట్లు ఎవరికి యిచ్చాడో వ్రాసుకోలేదట వాళ్ళే యిస్తారు కదా అని. అరు టిక్కెట్లు సొమ్ము తను యిచ్చుకోవాలట!

ఆ ఆరు టిక్కెట్లలో వేటికైనా ప్రైజు వస్తే?టిక్కెట్టు సొమ్ముతనేయిచ్చినా ప్రైజు మేష్టరుకి ఎలా వస్తుంది?

పాపం! ఆ టిక్కెట్లాయన దగ్గర లేవుగా! టిక్కెట్టు రూపాయకూడా యివ్వనివాళ్ళకు బహుమతి వస్తుంద!

ఆశ్చర్య పోతున్నాడు గోపాలం.

ఆ మేష్టరు గురించిన ఆలోచనలత ఇల్లు చేరాడు గోపాలం.

మర్నాడు ఉదయాన్నే గోపాలంతల్లి నిద్ర పోతున్న కొడుకుని గబగబాతట్టి లేపుతూ "లాటరీ టిక్కెట్టు దొరికింది. ఇదిగో నీవున్న కము అట్టలోపల ఇరుక్కుని వుంది" అని టిక్కెట్టు గోపాలం చేతిలో పెట్టింది.

ఖంగారుగా లేచాడు గోపాలం.

ఈ దొరకడం ఒక్కరోజుముందు దొరక కూడదూ? "నిన్న అయితే టక్కెట్టే పంపి వుండేవాడు తను సరిగ్గా సమయానికి. అని గిజగిజలాడాడు. పోనీలే. ఒక్క రోజు తేడా. ఆపాటి చూడక పోతారా పెద్దలు. ఇంతకీ దీని నెంబరు సమయానికి అందనే అందింది! పరవాలేదు అనుకొన్నాడు గోపాలం.

అతని ముఖం వికసించింది.

దేవునికి నమస్కరించాడు.

వెంటనే ఆటోక్కట్టుపోస్టులోపంపేశాడు.

అతని మనస్సెంతో తేలిక పడింది.

"పోస్టు!"

పోస్ట్‌మేన్ కేక విని వచ్చిన గోపాలం అతని చేతిలోని కవరందుకున్నాడు.

హైదరాబాదునుంచి వచ్చింది!

పణుకుతున్న చేతులతో విప్పాడు కవరు.

"అయ్యా! మీరుపంపిన లాటరీ టిక్కెట్టు దొంగ టిక్కెట్టు. ఇప్పుడిటువంటివి చాలా తయారయాయి అని వింటున్నాం.137428 నెంబరు బహుమతి ఆ టిక్కెట్టు కొన్నవారికి అందజేయడం జరిగింది."

'సహమవేదమాతరం'

(5వ పేజీ తరువాయి)

విజ్ఞులై వేదమాత నారాధించి గమ్యస్థానం చేరాలని వ్యాసమర్పిస్తూ ఉపదేశము.

"ఏకోఘ్నః: నిరపేక్షస్య,
సేతవో పర్వ తీశ్వరే,
పాషండినా మసద్వాదై :
వేదమార్గా: ప్రలోయిగే" భాగ.

"పై శ్లోకభావాన్నేవ్యాసుడుభంగ్యంతరంగా వర్ణిస్తున్నాడు.

పాపాత్ముల అసద్వాదాలతో వేదమార్గాలు కలుషితములై భేదిం పబడుచున్నట్లు నర్దర్శి జనవాహినులు సేతువులను బేదిస్తున్నట్లు.

కనుక వేదాలు సేతువులతో పోల్చబడు తున్నవి. సేతువులు లేక వాహినులను దాట లేము. వేదములులేక సంసారసాగరాన్ని తరించ లేము.

"నిశా ముఖేషు ఖద్యోతా:
తమసా భాంతి న గ్రహా:
యథాపాసేన పాషండా
హి వేదా: కలియుగే" భాగ.

కలియుగమందు పాపాత్ములు, పాషండులు ప్రజానుభాన కీర్తింపబడుతూ, ఉంటారు. వేదములకు, వేదవిదులకు స్థానము లేదు. అట్లే నిశాముఖములందు మిణుగురు పురుగులు ప్రకాశిస్తునిగానిగ్రహాలు ప్రకాశింపవు.

ఈ శ్లోకముద్వారా వ్యాసమహర్షి పెద్దరికను గుర్తింపవలసి యున్నాము. "సహి వేదా: కలియుగే" అంటున్నాడు. కలియుగంలో వేదాలు ఆదరింపబడక, ఆచరింపబడక క్రమ క్రమముగా మనకు దూరమై పోతాయి.

ఇట్లు వ్యాస వాల్మీక్యాది మహర్షులు యువ దేశాలనుగురించి మన మనుసదినం కనీవం ఒక్కమాటైనా "సహమవ వేదమాతరం" అని జపూర్వభూమార్ని స్మరింతము. మన ఎంత [illegible]

వారంవారం: ఆకాశవాణి

జనవరి 25 వ తేదీ ఆదివారం నుంచి జనవరి 31 వరకు

ఈవారంలోని ప్రత్యేకత త్యాగరాజ ఆరాధనోత్సవం. వాగ్గేయ కారకులలో మేటి అయి, కర్ణాటక సంగీతానికి ఒక విశిష్టతను చేకూర్చి, సంగీతంలో భక్తి భావానికి ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చి, పరమపూజ్యుడు, సంగీత యోగి అయిన త్యాగరాజ స్వామికి ప్రతి సంవత్సరం యీవిధంగా జ్ఞాపకం చేసుకుని, ఆరాధించడం సంగీతలోకానికివిత్రఆచారమయింది. త్యాగరాజ్య విశేషకాలం నివసించి, చివరికి పరమపదించిన ఆ పరమ పవిత్ర స్థలం, తిరువయ్యార్, ఈ మూడు రోజులూ అశేష ప్రజానీకంతో, సంగీతజ్ఞులతో, సంగీత రసికులతో, విద్వాంసులతో క్రిక్కిరిసి పోతూ ఉంటుంది. ఆ మూడురోజులలో, ఆ విశాలమయిన పందిళ్లలో, ఏకాత్రముగ సంగీతం వచ్చిన వ్యక్తి అయినా, తనకు చేతనయినంతలో, ఒక్కసారి అయినా, గొంతెత్తి ఆ మహా పురుషుని కీర్తనను ఒక్కదానినయినా పాడి తరించడం తన పవిత్ర కర్తవ్యంగా భావిస్తాడు. యింటులో వయస్సుకూగాని, పాండిత్యానికిగాని, కుల మత వివక్షణకుగాని, స్త్రీ పురుష వివక్షతకు గానీ తావులేదు. నలుగురు వింటున్నారేమో నన్న జంకు గొంకులకు తావులేదు. ఆ తన్మయత అటువంటిది. ఆ భక్తి, తాత్పర్యాలు అటువంటివి. అంతవరకు బాగానే ఉంది. అయితే ఆ మూడు దినాలూ, అక్కడ జరిగే విశేషాలన్నీ, పాటలన్నీ, తప్పనిసరిగా, వివక్షణ లేకుండా, రికార్డు చేయడం రేడియో వారికి కూడా ఒక తప్పని సరి బాధ్యత అన్నది ప్రశ్న. ఆరాధన సమయంలో, అనాటి ఉదయపు కార్యక్రమం పూర్తిగా రికార్డు చేయడం సమంజసమే. కాదని ఎవ్వరూ అనరు. అనాటి ఉదయానికి ఒక ప్రత్యేక ప్రాముఖ్యం ఉంది. తక్కిన రికార్డు మాట, నేనంటున్నది. అంతటాజన సమూహంలో, అరుబయట పందిరిలో, ఎట్టి కట్టుదిట్టాలు ఏర్పరచగలిగినా, ఎంత ఎలా విద్వాంసుడు పాడినా, ఆ పాట రికార్డు యోగ్యంగా, [అంటే సాంకేతికంగా రికార్డు యోగ్యంగ] ఉండదని రేడియోవారు కూడా ఒప్పుకుంటారనుకుంటాను. అందువల్ల ఈ కార్యక్రమాలన్నీ యథాతథంగా అక్కడినుండీ రికార్డు చేయడంకంటె, అనాటి ఆరాధన కార్యక్రమం మాత్రం రికార్డుచేసి, ప్రత్యక్ష వ్యాఖ్యానంతో సహా, మిగిలిన రోజులలో రేడియో కేంద్రాలనుండీ, వీలయితే, ఉత్సవ కార్యక్రమాలను ఏర్పరిస్తే యింత కంటే బాగుంటుందేమో! యిక ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని గురించి కూడా ఒక్క పరిశీలన చెప్పాలి. స్థలము తమిళ దేశంలో ఉన్న మాట వాస్తవం. త్యాగయ్యతన జీవితంలో అధికాంశం దక్షిణాదినే గడపిన మాటకూడా వాస్తవం. అయితే ఆ మహానుభావుడు తెలుగువాడు. తెలుగున కీర్తనలు వ్రాశాడు. కాని మన దురదృష్టంకొద్దీ, చాలకాలం వరకూ యీ మధ్యకాలంలో, వాటికి తెలుగుదేశంలో ప్రచారం తక్కువ జరిగింది. కనీ ఆ పరిస్థితులు మారాయి. యింకా మారుతున్నాయి. యిట్టి తరుణంలో ఆ పుణ్యదినం నాడు, ఆ పవిత్ర స్థలంలో జరుగుతూ ఉన్న ఆరాధనోత్సవం యొక్క ప్రత్యక్ష వ్యాఖ్యానం, తెలుగు భాషలో వినాలని ఏ తెలుగువాడు కాంక్షించడు! అట్టి ప్రయత్నానికై మన తెలుగు కేంద్రాలు ఎప్పుడయిన పూనుకుంటాయా?

యిక నేను విన్న కార్యక్రమాలలో కొన్నిటిని గురించి, యీ వారంనేనువిన్న నాటకాలు తెండింటిలో మొదటిది "రాగద్వేషాలు", బుధవారం రాత్రి 7—45 నిముషాలకు ప్రసార మయింది. యీమధ్యన ఒక క్రొత్త రివాజు ప్రారంభమయిం . అప్పుడప్పుడు కొన్ని నాటికలను సమరంగ'ని కొన్ని ఔత్సాహిక నాటక సమాజాలకు గుత్తకిస్తున్నారు. సాధారణంగా అట్టి నాటికలు ఆ సమాజాల రంగస్థలంపై ప్రదర్శించినవై ఉంటున్నాయి. అందు వల్ల వాటి రసనిలోగాని, ప్రసారంలోగాని, రేడియో నాటికలలో మనం ఆశించే ప్రత్యేకత లేకుండా పోతోంది. అది వారి తప్పు కాదు. రేడియో వారి తప్పు. అట్టి నాటికలు రేడియో కనుగుణంగా ఉంటవా లేవా అని చూడవలసిన బాధ్యత రేడియో వారిది. అంతకు మిక్కిలి, నాటకకర్త, రేడియో కనుసరణయిన నాటకరీతి, యివి ఉన్నాయా లేదా అని చూడడం, లేకపోతే వారికి తగిన శిక్షణ యివ్వడం, రేడియో వారి కనీస బాధ్యత. యీ తమ బాధ్యతను రేడియోవారు గుర్తిస్తున్నారా అన్నది ప్రశ్న. అంతేకాకుండా ఆయా పాత్రలకు ఆ సమాజం వారు ఎన్నుకున్న వ్యక్తులు, అదివరకు రేడియోలో ఎన్నిక అయిన వారేనా? యీ నిషయాలు రేడియో వారు గుర్తుంచుకోవాలి. మొన్నటి నాటకం ఒక మౌన్తరుగా ఉంది. రంగస్థల నాటక చాయలు పనిపించాయి.

యిక రెండవ నాటిక శనివారం రాత్రి 7—45 కు ప్రసారమయినది. "వాన నెలిసింది". చాలా సాధారణమయిన రచన. పాత్రధారులు బాగానే చేయడం మనాలన విడడానికి బాగానే ఉంది. నన్నివేశంమాత్రం కృత్రిమంగా ఉంది.

మిగిలిన నే విన్న కార్యక్రమాలలో ముఖ్యంగా చర్చించ తగ్గది, గురువారం సాయంత్రం 6—30 గంటలకు పైదరాబాదు నుంచి ప్రసార మయిన "గ్రామ లక్ష్మి" కార్యక్రమం. దాని శీర్షికనుబట్టి, అది ప్రసారం చేస్తూ ఉన్న సమయాన్ని బట్టి, యీ కార్యక్రమం గ్రామీణ స్త్రీలకై ప్రసారం చేయబడుతోందని కోడడంలో ఆశ్చర్య మేమీలేదు. అయితే ఆ కార్యక్రమం విన్న తరువాత ఆ అభిప్రాయం ఉత్త్రేయా [illegible]. [illegible]

ప్రసారమయిన వేనవి పిసీయూ ఐతాలీ. Iced Tea, Fruit Juice Mix, Spiced Apple Juice, Purple Cream, Banana Flip

మొదలయిన వాటి తయారీని గురించి పల్లె ప్రజలకి చెప్పారు. చెప్పినవారు రేడియోవారే. యీ చెప్పిన వాటి తయారీలో కావలసిన పదార్థాలన్నవంటి బత్తాయి రసం, నిమ్మరసం, ఆపిల్‌రసం, నల్ల ద్రాక్షపండ్ల రసం, కొన్ని కిలోల మంచుగడ్డ, పచ్చకర్పూరం, బాదంపప్పు, కుంకుమ పువ్వు, పాల పొడివగైరా. యివన్నీ సాధారణ గ్రామీణ స్త్రీలకు అందుబాటులోని వస్తువులేనా? వీటినన్నిటిని కొని, యీ పానీయాలను తయారుచేసి, తమ తమ యిండ్లలో ఉపయోగించుకోగల ఆర్థిక స్తోమతు వారికి ఉన్నదా! యీ సంగతులేమీ ఆలోచించకుండా యిట్టి కార్యక్రమాలు ప్రసారం చేయడంలో గల అంతర్యం ఏమిటి? ఎట్టి కార్యక్రమాలు, ఏ సమయాలలో, ఏ శ్రోతల నుద్దేశించి ప్రసార మవుతున్నాయో, ఉన్నతాధికారవర్గం వారెవరయినా తెలుసుకుంటున్నారా, అధమం తెలుసుకోడానికి ప్రయత్నమైనా చేస్తున్నారా! లేక యిట్టి కార్యక్రమాలు వారి అంగీకారంతోనే ప్రసార మవుతున్నాయా!

—కౌండిన్య

పుస్తకపరిచయం

సులోచన

[రచయిత : "సుధాంశు" శ్రీ జంధ్యాల లక్ష్మీ నారాయణ శాస్త్రి యం. ఎ. 1/8 క్రౌను సైజు — 72 పుటలు. మూల్యము రెండు రూపాయలు. ప్రతులకు శ్రీమతి జంధ్యాల అన్నపూర్ణ — బ్రాహ్మణపాలెము— కందుకూరు.]

ఇది ఒక సలక్షణమైన నాటకము. ఇందు ఐదంకములున్నవి. ఇది వృత్తము రామాయణ మునకు సంబంధించింది. ఈ కథ అవాస్తవికమనీ, రంగనాథ రామాయణ గాథయే దీని కాధారరేఖ అనీ రచయితయే చెప్పినాడు.

రావణాసురుని కోడలు [నాగరాజు కూతురు] ఇంద్రజిత్తు భార్య అయిన సులోచన, రణభూమిలో లక్ష్మణునిచేత నిహతుడై, కనియుగపిరితోనున్న తన భర్తను రామానుగ్రహ మునే సందర్శించి పతికే నిత్య సుమంగళిగా దీవన పొంది, కళ్యాణ యాత్ర చేయుటయే ఇందలి కథ. ఇందు ప్రధాన పాత్రలు రావణులు — ఇంద్రజిత్— లక్ష్మణులు — సులోచన.

ఈ నాటకములో పర్యేసర్వత్ర ప్రదీప్తమై కనవసినది సులోచన పాతివ్రత్యము, అది తగినంత మోతాదులో ప్రస్ఫుటమగుటలేదు. ఈమె దీనస్థితికి పాటకులకు కలుగవలసినంత జాలియు కలుగుటలేదు. తమ మహా పతివ్రతనని "జగన్మాతలకు పత్యమ్ కాని పని పాతివ్రత్యము వీటు సాధింపజాలదో పరీక్షించెద వ"ని మామతో పల్కిన సులోచన పతి మృతదేహమును సందర్శించుటకై రామునిని ప్రార్థించవలసిన అవసరమేమి గల్గినది? రావణికి ముట్టనడగా రాణువతోరణభూమికి రావలసిన అవసరమేమున్నది? లక్ష్మణుడు తోకు తండవలసిన అవసర మేమిగల్గినది? ఈ సంబంధనలబట్టి సులోచన పాతివ్రత్యము నకు మెరుగు తగ్గినది.

ఇంద్రజిత్తు పాత్ర చక్కగనే పోషింపబడినది. "తండ్రిమాట తలదాల్చుటయే అన్ని ధర్మములకంటె మిన్నగా నేను భావింతు" నని ఇంద్రజిత్తు తన పితృభక్తిని ప్రకటించినాడు. "అపత్కాలమున అన్నగారిని విడిచి శత్రురాజ పాక్షికుడనుచు న్యాయమార్గము కాదు. భ్రాతృద్రోహము" అని విభీషణుని చర్యను నిరసించినాడు. తన అస్త్ర ప్రభావమంతయు నమ్మాయిపోగా రామలక్ష్మణులు సామాన్య మానవులు కారనియు, అతీతశక్తి శూరులనియు అంతను విజయము వారికే అగునేమో అనియు సందేహించినాడు. ఏమైనను మీడుగానే వీర మరణమును పొందినాడు.

లక్ష్మణుని పాత్రకూడ ప్రతి వీరునకు తగినట్లుగనే పోషింపబడినది.

ఈ నాటకములో రాముని పాత్ర చాల నిండుగ ఉన్నది. సులోచన తనపద్దకు వచ్చి ఎతి సందర్శనమును కోరగా, లక్ష్మణా ఉదుకు తిరస్కరించగా, "అర్తురాలయిన అబలమీదు ఎరుపు కోపము భావ్యము గాదు" అని తమ్ముని మందలించుటలో రాముని కరుణాహృదయము స్పష్టమగు వాడ—2

"అధర్మబలము ఎంత మహోద్ధతమైనను సత్యమేక తత్పరుడు అని ఎలుకుటలో రాముని ధార్మికశక్తి యెట్టిదో బోధపడుచున్నది. సులోచన ప్రార్థనమును లక్ష్మణుడు తిరస్కరించి శత్రు సంహారమే అవశ్య కర్తవ్యమని ఎత్తిచూపుడు రాముడు ఇట్లా అంటాడు.

"ఇద్ద మంత్రాత్ముడై న నాగేంద్రపుత్రి
జ్వలనసంకాశుడైన రావణుని కోడ
లమరజయుడైన వీరునర్ధాంగ లక్ష్మి
మనల నర్థించి నిపలెనె మరలడనుచ"

ఈ పద్య మొక్కటిచాలు రాముని గొప్పతనాన్ని, శీలసంపదనూ, కవిరచనా శిల్పాన్నీ, ప్రకటించ డానికి.

ఇక రావణాసురుని పాత్ర అన్ని కోటముల నుండి చాల రసవంతముగను, ఉదాత్తముగను పోషింపబడిన దనుటలో అతిశయోక్తి లేదు. సులోచన పొందవలసిన పాటకుల సానుభూతిని రావణుడే పూరిగొన్నాడు. తనపతి మృతదేహమును తనకు తెచ్చియిమ్మని అర్థించిన సులోచనతో రావణుడిలా అంటారు.

"అర్థి సంప్రత్యుదాతనై అఖిల భువన
విజయ విఖ్యాతమూర్తినై నిబుధవంద్య
నవనిధానాధినేతనై నరుని జేరి
ఎట్టు లర్థింతు మృతదేహమేను తల్ల"

ఈ మాటలలో రావణుని ఆత్మాభిమాన ముట్టిపడుచున్నది. పాటకులు కూడ రావణుని ఎక్కువ చేరక తప్పదు ఆ సందర్భంలో.

కరుణశ్రీ కవిత ప్రభావితుడైన 'సుధాంశు' శ్రీమద్భగవద్గీత అభివృద్ధిలోకి రాదగినవారే. నాటక రచనలో మాత్రం ఇంకా అనుభవము సంపాదించుకో వలసి ఉంది. "నాటకాంతమ్ సాహిత్యమ్" అన్నారుగదా పెద్దలు. ప్రాచీన నాటక ఎత్తుతిలో 'సులోచన' నాటకమును రచించిన "సుధాంశు" చందో వ్యాకరణాది విషయాలలో కూడ ప్రామాణిక మార్గము ఎనుసరించిన బాగుండెడిది. ఇంచుమించు మయతులు ఇష్టము వచ్చినట్లు ఉపయోగించుట అంత బాగుండి లేదు .

నాటకమునందలి ఇతివృత్తమునుబట్టి కరుణరసము ప్రధాన మైనదిగా ఉండాలి. కాని అంతటను వీరరసము తొంగి చూచు చున్నది. అందువల్లనే సులోచన పాత్ర పోషింపబడవలసిన రీతిలో లేదు. ఎద్యమ్మ లచ్చియు చక్కని ధారాశుద్ధి గలిగియున్నవిగా రసపోషణకుఅన్నివస్తువులనవసరమవిపించినవి సంభాషణలు పుష్టిగా నున్నవి. భాష పాత్రోచితముగా నున్నది. మొత్తముమీద నాటకము రక్తికట్టించగలదు.

—మహావాది

శ్రీమద్భగవద్గీత :

సనాతన భావాల విచిత్ర ప్రతిమల అంతర్ముఖ రహస్యాన్ని బోధ — వ్యాఖ్యాన కర్త్రి : సల్లపాటి వెంకటసుబ్బ సాధువుతమ్మ. మూల్యము : రు. 6—75, ప్రస్తిస్థానము : శ్రీవాసుదేవ జనార్దనం, అలంకార్ హోటల్ ఎదురు సందు' పెద్దిశెట్టివారి వీధి, విజయవాడ—2

మంచి ఫలసాయం
సమృద్ధియిన వంటంకోసం
రైతులు ఎంచుకొనేది
హెచ్.టి.సి.
డీసెల్ ఇంజిన్‌లు
మరియు
పంపింగ్ సెట్లు
5 హెచ్.పి., 1500 ఆర్.పి.ఎమ్.
తగాపీమీద అమోదించబడినది
హెచ్. టి. సి. డీసెల్ ఇంజిన్స్
ప్రైవేట్ లి.
27-33, నగినదాస్ మాస్టర్ రోడ్,
బొంబాయి-1
టెలెక్స్ 011-3242
టెలిగ్రామ్ : HOTRACO
ఆంధ్రప్రదేశ్ కు సోలే డిస్ట్రిబ్యూటర్స్
ఎస్సోసియేటెడ్ ట్రేడర్స్ (దక్కన్)
'కేటీ మాన్షన్', రాష్ట్రపతి రోడ్డు,
సికింద్రాబాద్-3

తారాబలం-చంద్రబలం

8—2—1970 మొదలు 14—2—1970 వరకు

గ్రహస్థితి

ఆది మేషంలో, కేతువు సింహాలో, గురువు తులలో, బుధుడు మకరంలో, రవి — మకర, కుంభాలలో, శుక్ర, రాహువులు —కుంభంలో కుజుడు మీనంలో, చంద్రుడు — కుంభ, మీన, మేష, వృషభ రాశులలో.

ఈవారము వేరుశనగ పప్పు, సూదె ధరలు సామాన్యంగా ఉంటవి.

మేషం

[అశ్విని, భరణి, కృత్తిక 1 పా.]

ఈవారము గురు,రవి, బుధ, శుక్ర, రాహువులు, అనుకూలురు. గ్రహస్థితి బాగా అనుకూలముగా ఉన్నది. ఇన్ని విధిల యోగాదాయకమైన కాలము. ప్రయత్నాలు, ప్రయోజనాలు, కలసివచ్చి ఫలిస్తాయి. కృషిమూలక లాభం సంపులో ఘనము, గౌరవం సిద్ధిస్తుంది. పేరు ప్రతిష్ఠలు అభివృద్ధి జెందుతవి. దైవకార్యాలు నెరవేర్చగలరు. నూతన వస్తువులు, విలాస వస్తువులు కొంటారు. అగస్మాత్ ధనలాభ ముంటుంది. రాజకీయ రంగాల్లో వారికి మంచి గౌరవాలు ఎదురులు లభిస్తవి. సాంఘిక కార్యక్రమాలలో పాల్గొని గౌరవాలు పొందగలరు. ఉద్యోగ వ్యాపార వ్యవహారాల్లో ఉండువారికి అర్థిక ప్రయోజనాలు బాగా పొందగలరు. సుదూరంలో నివాసాలకు తిరుగుండడం. కోర్టు వ్యవహారాలు ఫలిస్తవి. స్వైక్యలేషన్ లాభిస్తుంది. వ్యవసాయదార్లకు అర్థికం